www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 19 మార్చి 2025

5

ఏలూరు

తారు రోడ్డు నిర్మించాలని ఆందోళన

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని చిల్లబోయినపల్లి నుండి మడిచర్ల వెళ్లే మట్టి రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతూ చిల్లబోయినపల్లి గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సుమారు 25 ఏళ్లుగా ఇది మట్టిరోడ్డుగానే ఉందని, తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వర్షాకాలం తదితర సమయాల్లో మీర్జాపురం మీదుగా తిరిగి వెళ్ళాల్సి వస్తుందని, దీనివల్ల దూరం పెరిగి వ్యయప్రయాసలకు గురవుతున్నామని వాపోయారు. ఈ ఆందోళన విషయం తెలిసి ఇజిఓడి గ్రామానికి చెందిన బల్ల వీరాస్వామి తదితరులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

గ్రామస్తుల ఆందోళన

'బీమా' పరిహాసం..!

- అధికారం చేపట్టి పది నెలలైనా అమల్లోకి రాని చంద్రన్న బీమా
- ఇంటి పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలు
- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకే దిక్కులేని దుస్థితి
- సాధారణ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదానికి రూ.పది లక్షలని హామీ
- గతేడాది మార్చి నుంచి ఇప్పటి వరకూ చిల్లిగవ్వ ఇవ్వని పరిస్థితి
- దిక్కుతోచని స్థితిలో మూడు వేలకుపైగా పేద కుటుంబాలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం పేదలకిచ్చిన ప్రధాన హామీ చంద్రన్న బీమా అమలుకు నోచుకోని పరిస్థితి నెలకొంది. అధికారం చేపట్టి పది నెలలు గడిచినా బీమా అమలుపై పాలకులు నోరు మెదపడం లేదు. దీంతో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన పేద కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి ఉంది. చంద్రన్న బీమా కోసం బాధిత కుటుంబాలు సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. 2014-19 కాలంలో టిడిపి ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని తీసుకొచ్చింది. కుటుంబం ఇంటి పెద్దను కోల్పోతే సహజ మరణమైతే రూ.రెండు లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.ఐదు లక్షలు ఇచ్చేవిధంగా బీమా పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ఎన్నో కుటుంబాలకు ఊరటనిచ్చిందని చెప్పొచ్చు. కష్టకాలంలో పేద కుటుంబాలకు అండగా నిలిచింది. 2019లో అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం దీనిపేరు మార్చి వైఎస్ఆర్ బీమాగా దీన్ని అమలు చేసింది. సహజ మరణానికి ఇచ్చే సొమ్ము రూ.రెండు లక్షల నుంచి రూ.లక్షకు తగ్గించింది. ప్రమాద మరణానికి మాత్రం రూ.ఐదు లక్షలు యథాతథంగా అమలు చేసింది. 2021-22లో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన 1,550 కుటుంబాలకు, 2022-23లో 1,610 కుటుంబాలకు, 2023-24లో 1,119 కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా కింద ప్రభుత్వం సొమ్ము అందించింది. 18 నుంచి 50 ఏళ్లలోపు వయస్సు ఉన్న మృతులకు మాత్రమే వైఎస్ఆర్ బీమాకు అర్హులుగా తీసుకునేవారు. దీంతో 50 ఏళ్ల దాటిన ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలకు బీమా పరిహారం అందకుండా పోవడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయినప్పటికీ ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు.

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలేది..?

గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే చంద్రన్న బీమా మళ్లీ అమల్లోకి తెస్తామని కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు సహజ మరణానికి రూ.ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు రూ.పది లక్షలు బీమా పరిహారం ఇస్తామని కూటమి తమ మేనిఫెస్టోలో పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలు గడిచిపోయింది. ఇప్పటి వరకూ చంద్రన్న బీమా అమలుకు నోచుకోని పరిస్థితి. చంద్రన్న బీమాకు సంబంధించి ఎటువంటి గైడ్‌లైన్స్‌ను ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ బీమా కింద నమోదైన మరణాలను బట్టి చూస్తే రెండు జిల్లాలో ఏడాదికి మూడు వేల మరణాల వరకూ ఉంటున్న పరిస్థితి. గతేడాది ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మార్చి నుంచి ఇప్పటి వరకూ ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఏఒక్క కుటుంబానికి బీమా పరిహారం అందలేదు. కుటుంబాన్ని నడిపించే పెద్ద లేకపోవడంతో ఆ ఇంటి మహిళలు పిల్లలతో కుటుంబాన్ని నెట్టుకురాలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంద్రన్న బీమా అమల్లోకి వచ్చి ఉంటే ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందేది. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబీకులు చంద్రన్న బీమా ఎప్పుడు వస్తుందని సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇంకా ప్రభుత్వం విధివిధానాలు విడుదల చేయలేదని, వచ్చిన తర్వాత ఆన్‌లైన్ చేయడం కుదురుతుందని ఉద్యోగులు చెబుతుండటంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇలాగైతే చంద్రన్న బీమా ఎప్పటికి అమలు చేస్తారో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే చంద్రన్న బీమా పథకం అమలులో ప్రభుత్వం తాత్సారం వహిస్తుండో ఏఒక్కరికీ అర్థం కావడం లేదు. ప్రభుత్వం వెంటనే చంద్రన్న బీమాను అమల్లోకి తీసుకురావాలని జనం కోరుతున్నారు.

ఏప్రిల్‌లోగా ఇల్లు నిర్మించుకుంటే అదనపు సాయం

వట్లూరులోని హౌసింగ్ కాలనీని సందర్శించిన కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - పెదపాడు

మండలంలోని వట్లూరులోని హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఇళ్ల నిర్మాణాలను ఆ శాఖాధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్‌సి, బిసిల గృహనిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, ఎస్‌టిలకు రూ.75 వేలు, పివిటిజి (ఆదివాసీ గిరిజనులకు) రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025లోగా పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని బిసి, ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులు వినియోగించుకుని ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంకా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. జిల్లాలో దాదాపు 49,436 మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఆయా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడానికి గృహనిర్మాణ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు చొరవ చూపాలన్నారు. హౌసింగ్ కాలనీవాసులు అంతర్గత రోడ్లు నిర్మించాలని కలెక్టర్‌ను కోరగా ఆమె స్పందిస్తూ సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి జి.సత్యనారాయణ, డిఇ రమాకాంత్, ఎంపిడిఒ అమిలుజామా, వర్క్ఇన్‌స్పెక్టర్ కె.ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, విఆర్ఒలు రాంబాబు, శ్రీను, దుర్గారావు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

వట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పిల్లలతో కలెక్టర్ మమేకమై విద్యా బోధనపై ఆరా తీశారు. పిల్లలతో కలిసి కూర్చొని వారి పాఠ్య పుస్తకాలను పరిశీలించి అందులోని అంశాలను, బాల బాలికలతో చదివించారు. ఈ సందర్భంగా వారు చెప్పిన సమాధానాలకు కలెక్టర్ ముచ్చటపడుతూ పిల్లలను అభినందించారు. అకడమికగా బెస్ట్ స్కూల్‌గా ఉన్న ఈ పాఠశాలలో మరింత ఉన్నత ప్రమాణాలతో పిల్లలకు విద్యాభోదన అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరుపట్టీని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలకు మంగళవారం 27 మంది బాల బాలికలకుగాను 18 మంది హాజరుకావడం గుర్తించారు. ఒక విద్యార్థి కొంతకాలంగా పాఠశాలకు రానప్పటికీ హాజరు నమోదుచేయడంపై సంబంధిత ఉపాధ్యాయుడు, తనిఖీ చేయాల్సిన ఎంఇఒను కలెక్టర్ మందలించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.సావిత్రి, ఉపాధ్యాయుడు జివి.రంగమోహన్‌లను పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అమలు తీరుపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ వెంట ఎంఇఒ నరసింహమూర్తి ఉన్నారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్

అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో నేతలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

అటవీ హక్కుల చట్టం-2006ను పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర రెండో రోజు మంగళవారం మండలంలోని పులిరాముడుగూడెం, కోటరామచంద్రపురం, అచ్చయ్యపాలెం, నూతిరామన్నపాలెం, మంగయ్యపాలెం, నిమ్మలగూడెం పంచాయతీలు, రామన్నగూడెం పునరావాస కాలనీ మీదుగా సాగింది. ఈ సందర్భంగా దళ నాయకులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ తాత ముత్తాతల కాలం నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శించారు. పోడు సాగుదారులు వ్యక్తిగత క్లెయిమ్‌లు చేసినా అటవీ, రెవెన్యూ అధికారులు సర్వేల పేరుతో జాప్యం చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర అటవీ శాఖా మంత్రి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నింట్లో భాగస్వాములై తన శాఖ పనులు చేయడం లేదని విమర్శించారు. పోడు భూములు సాగు చేస్తున్న వారికి ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హక్కు పట్టాలిచ్చేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి అంటూనే హక్కు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టాల కోసం క్లెయిమ్ చేసిన వారందరికీ అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం హక్కు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు పూర్తిగా లేవన్నారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కామయ్యకుంట, రెడ్డికోపల్లి, గోగుమిల్లి ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. యాత్రలో నాయకులు పోలోజు నాగేశ్వరరావు, చుంద్రు బుల్లెమ్మ, కె.భీమరాజు, ఎస్.సాయికృష్ణ, శివలక్ష్మి పాల్గొన్నారు.

యాత్రలో మాట్లాడుతున్న తెల్లం రామకృష్ణ

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలి

కేసుల పురోగతిపై డివిజన్లవారీగా సమీక్షించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమావేశంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, కమిటీ సభ్యులు జి.మోహన్‌రావు, టి.రాజేష్‌బాబు, ఎల్.ప్రవల్లిక, మట్టారాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల దర్యాప్తు పూర్తి చేసి నిర్దేశిత సమయంలోపు ఛార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్లవారీగా సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్దేశిత సమయంలోపు ఛార్జిషీటు దాఖలు చేయని ఏఒక్క కేసూ పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లాస్థాయి ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతంలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆట సామాగ్రి అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల విషయంలో జిల్లా యంత్రాంగం పటిష్టంగా పని చేయడం మూలంగా కేసులు తగ్గుముఖం పట్టాయని పలువురు కమిటీ సభ్యులు అన్నారు. గిరిజన ప్రాంతంలో పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించారని, సదరు పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గతేడాది ఆగస్టు నుంచి గత ఫిబ్రవరి వరకు 41 ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. 41 కేసులకు సంబంధించి రూ.25.50 లక్షలు పరిహారం మంజూరు చేశామన్నారు. మరో రూ.13.25 లక్షలు పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, ఎఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు, ఐటిడిఎ పిఒ కె.రాములునాయక్, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఆర్‌డిఒలు అచ్యుత్ అంబరీష్, ఎంవి.రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగిల్ విండో ద్వారా 41 పరిశ్రమలకు అనుమతులు

జిల్లాలో 41 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో మంగళవారం జరిగిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ, జిల్లా పారిశ్రామిక భద్రతా కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు సింగిల్ విండో పథకం ద్వారా నిర్దేశించిన సమయంలోగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 13 పరిశ్రమలకు రూ.1.68 కోట్లు ప్రోత్సాహకాలుగా మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వివిధ పరిశ్రమల ఉత్పత్తులకు ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్ మరింత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

భద్రతా నిబంధనలు పాటించని పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

జిల్లాలో భద్రతా నిబంధనలను పాటించని పరిశ్రమలపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు భద్రత ప్రధానమన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లో పరిశ్రమల్లో ప్రమాదాల కారణంగా మరణాలు సంభవించడంతోపాటు కొంతమంది కార్మికులు గాయాల పాలయ్యారన్నారు. ఇవి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని పరిశ్రమలన్నింటిలోనూ భద్రతా పరమైన అంశాలను పరిశీలించి, నిబంధనలు పాటించని పరిశ్రమల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీచేసి, కేసులు నమోదు చేయాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లోనూ ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి 'మాక్ డ్రిల్' ప్రతి సంవత్సరం నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, హార్టికల్చర్ డిడి రామ్మోహన్, ఎల్‌డిఎం నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమిషనర్ పి.శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుమార్ స్కూల్ విద్యార్థికి మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడుకు చెందిన కొల్లా భవన్ అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి చెస్ ఛాంపియన్‌గా జాతీయస్థాయిలో ఎదిగేందుకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈమేరకు నూజివీడు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ మంగళవారం మాట్లాడుతూ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భవన్ అత్యధిక ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. భవన్ తల్లిదండ్రులు సాధారణ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, ఇతర రాష్ట్రాలకు భవన్ వెళ్లేందుకు అధిక మొత్తంలో ఖర్చులు అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రమంత్రి పార్థసారథికి భవన్ తల్లిదండ్రులు విన్నవించిన మీదట లక్ష రూపాయల విరాళం అందించినట్లు చెప్పారు. నూజివీడు నుంచి క్రికెట్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, చెడుగుడు వంటి పోటీలలో జాతీయస్థాయిలో మెరిసిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. నేడు భవన్ అతిపిన్న వయసులో చదరంగంలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకునే దిశగా కృషిచేస్తున్నట్లు చెప్పారు. అందుకోసం రాష్ట్ర మంత్రి పార్థసారథి, ప్రభుత్వం, క్రీడాభిమానుల సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెస్ ఛాంపియన్ భవన్‌ను అందరూ అభినందించారు.

భవన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 80 టోర్నమెంట్స్ ఆడాను అన్నారు. రాష్ట్రస్థాయిలో ఐదుసార్లు రాష్ట్ర ఛాంపియన్ అయ్యానని తెలిపారు. దేశవ్యాప్తంగా 84 మంది గ్రాండ్ మాస్టర్‌లో 44 మంది తమిళనాడు రాష్ట్రానికి చెందినవారు, మన రాష్ట్రంలో కేవలం ఐదుగురు మాత్రమే గ్రాండ్ మాస్టర్ ఉన్నారు. గ్రాండ్ మాస్టర్ అవడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇప్పటికీ 2050 పాయింట్లు భవన్‌కు ఉన్నాయని, 2,500 పాయింట్లు సాధించడమే లక్ష్యమని భవన్ తెలిపారు.


సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

అర్హులైన రైతులకు రూ.20 వేల సాయం

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం అమలు ద్వారా అర్హులైన రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. ఏలూరులోని జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం అమలు ద్వారా అర్హులైన రైతుకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అదేవిధంగా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు యంత్రాల సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ లాంటివి అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దీనిపై రైతులలో అవగాహన పెంచాలని ఆదేశించారు. ఉచిత పంట బీమా అమల్లో భాగంగా రైతుల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు అదనపు ఆదాయం కల్పించేందుకు వ్యవసాయ పనులను ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద తీసుకుని తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయడానికి రైతులకు తోడ్పడుతుందని, ఈ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. మట్టి శుద్ధి పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డ్సుని పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఎరువుల సరఫరా, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. పండ్ల తోటలు, పూల తోటల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది కాబట్టి ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు సబ్సిడీలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తగిన ధర పొందేందుకు కోల్డ్ స్టోరేజ్, రైతు బజార్ వ్యవస్థలను మెరుగుపరిచేలా ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని రైతులకు ప్రతి పథకం అమలును క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతుల వద్ద నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయాధికారి, హార్టికల్చర్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కంపోస్టు ఎరువులకు మార్కెటింగ్ చూపాలి

ఉద్యాన, వ్యవసాయ రైతులు వాడేలా

చైతన్యపర్చాలి : చేబ్రోలు సర్పంచి రాంథే లక్ష్మీ సునీత

ప్రజాశక్తి - ఉంగుటూరు

గ్రామాల్లోని సంపద తయారీ కేంద్రాల్లో చెత్త నుంచి తయారు చేస్తున్న కంపోస్టు ఎరువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తేనే నిజమైన సంపద అని చేబ్రోలు సర్పంచి రాంథే లక్ష్మీ సునీత అన్నారు. ఉంగుటూరు ఎంపిపి గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేబ్రోలు సర్పంచి సునీత మాట్లాడుతూ చెత్త నుంచి కంపోస్టు తయారీ విధానంలో చాలా ఖర్చు అవుతోందని, ఆ ఎరువులను ఎవరూ కొనకపోవడంతో పంచాయతీలకు ఎలా ఆదాయం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఉద్యావన, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పొలాల్లో ఈ కంపోస్టులను ఎరువుగా వాడేలా చైతన్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలకు వెలుగు శాఖ ద్వారా అందే పథకాలను వివరించడంలో పలువురు యానిమేటర్లు తాత్సర్యం చేస్తున్నారని చేబ్రోలు, నారాయణపురం సర్పంచులు లక్ష్మీసునీత, దిడ్డ అలకనందలు సభలో ఆరోపించారు. మహిళలను యానిమేటర్లు ఇళ్లకు రప్పించుకుంటున్నారన్నారు. దీనిపై వెలుగు ఎపిఎం ప్రభావతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, యానిమేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నారాయణపురం పరిధిలో వనసంరక్షణ సమితిలో జరుగుతున్న కార్యకలాపాలను పంచాయతీ సర్పంచులకు తెలియనివ్వడం లేదని అలకనంద అన్నారు. నారాయణపురం వైఎస్ఆర్ కాలనీలో తాగునీటి బోరు పూడుకుపోయిందని, కొత్త బోరు నిర్మాణానికి మండల పరిషత్ నిధులు కేటాయించాలని కోరారు. ఫిల్టర్ బెడ్స్ మరమ్మతుల కోసం నామినేషన్ పద్ధతిలో పనులు దక్కించుకున్న నాయకులు కనీసం సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా మెటీరియల్ తోలేస్తున్నారని, ఉత్సవ విగ్రహాల్లా ఉన్నామని పలువురు వాపోయారు. మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు ఉన్నాయని, ప్రభుత్వం అనుమతులు ఇవ్వగానే కొత్తకార్డుల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంటుందని తహశీల్దార్ పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు. కాకర్లమూడిలో ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్ మానేసి రెండు నెలలు అవుతున్నా కొత్తవారిని నియమించలేదని ఎంపిటిసి సభ్యురాలు కూనా మణి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంజి రాజ్‌మనోజ్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతోనే పచ్చదనం-పారిశుధ్యం సాకారం అవుతుందని విజ్ఞప్తి చేశారు. వైస్ ఎంపిపి సింగిరెడ్డి సూర్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆఖరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

రైతులకు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ భరోసా


మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - దెందులూరు

జిల్లాలో మినుములు, పెసలకు సంబంధించి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు. మండలంలోని దెందులూరు గ్రామంలోని సహకార సొసైటీ ప్రాంగణంలో మార్క్ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు అందిస్తూ ఏర్పాటు చేసిన మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలపై స్పందిస్తూ.. కేవలం దెందులూరు నియోజకవర్గంలో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి సైతం గతంలో ఎన్నో సార్లు అండగా ఉన్నామన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు పెసలుకి సుమారుగా కేవలం రూ.7,100 మాత్రమే ధర లభిస్తూ రైతన్నలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎంఎల్ఎ చింతమనేని చొరవతో మార్క్ఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పెసలు కొనుగోలు కేంద్రంలో క్వింటాలుకి మద్దతు ధరగా రూ.8681లు ఇవ్వటంతో పెసలు రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఎ చింతమనేనికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడైనా సరే రైతుల పక్షపాతిగానే వ్యవహరిస్తుందని, ఏ సమస్య వల్లైనా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా, తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లి బాబు), తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, పార్టీ గ్రామ అధ్యక్షులు యిప్పిలి వేంకటేశ్వరరావు(వైవిఆర్), సర్పంచి తోట యేసమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జి గారపాటి కొండయ్య చౌదరి పాల్గొన్నారు.

అధిక వేడి వల్ల వడదెబ్బ ప్రమాదం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో అంతా జాగ్రత్తగా ఉండాలని, అధిక వేడి వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు అన్నారు. నగర పరిధిలోని సత్రంపాడులో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకొచ్చిన ప్రజలతో మాట్లాడారు. అధిక వేడి వలక్ల మన శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు పోవడంతో వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ వల్ల శరీర ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన జ్వరం, డీహైడ్రేషన్‌కు గురవడం, వాంతులు కావడం, ఫిట్స్ తదితర లక్షణాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల్లోపు పనులు ముగించుకోవడం, మళ్లీ నాలుగు గంటల తర్వాత పనులు చేయడం, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఒఆర్ఎస్, మంచినీరు తీసుకోవడం, లేతరంగు కాటన్ దుస్తులు ధరించడం, తలకు తలపాగా, టోపీ, గొడుగు వాడడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనంతరం ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు సత్రంపాడు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి చేతుల మీదుగా మార్బిడిటీ మేనేజ్మెంట్ కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ముగిసిన శ్రీరామమూర్తి అంత్యక్రియలు

ఆగిరిపల్లి : విజయవాడలోని యనమలకుదురులో మంగళవారం కుశలవ వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు కూన శ్రీరామమూర్తి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి ఆర్.చంటి, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.శివనాగరాజు, కెవికె.ప్రసాద్, ఎం.నరేష్, కుశలవ కార్మికులు సిఐటియు, సిపిఎం పార్టీ జెండాలను కప్పి జోహార్లు అర్పించారు.

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ మొబైల్ క్యాంపులు : ఎంపిడిఒ

భీమడోలు : మండలంలో ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా గుండుగొలను మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20వ తేదీల్లో ఆగడాల లంక గ్రామ సచివాలయంలోనూ, 21, 22వ తేదీలలో చెట్టున్నపాడు గ్రామ సచివాలయాలు కేంద్రాలుగా క్యాంపు నిర్వహిస్తామన్నారు. పూళ్ల మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20వ తేదీలలో పూళ్ల నెంబర్ వన్ గ్రామ సచివాలయంలో, 21, 22వ తేదీలలో కురెళ్లగూడెం గ్రామ సచివాలయం కేంద్రంగా క్యాంపులు ఉంటాయన్నారు. భీమడోలు మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20వ తేదీలలో భీమడోలు నెంబర్ వన్ గ్రామ సచివాలయం కేంద్రంగా, 21, 22వ తేదీలలో పొలసానిపల్లి గ్రామ సచివాలయం కేంద్రంగా మొబైల్ ఆధార్ క్యాంపులు ఉంటాయని, వినియోగించుకోవాలని ఎంపిడిఒ కోరారు.

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి

ముసునూరు: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ప్రతిరోజు వ్యాయామం చేసినట్లయితే మానసిక, శారీరక ఆరోగ్యకరంగా ఉంటారని ఫిజియోథెరపిస్టు జి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రమణక్కపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అవసరాల గల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు డిఎంవి.లక్ష్మీనారాయణ, జె.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

రేషన్ షాపుల తనిఖీ

ముసునూరు : ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని రేషన్ డీలర్లను మండల రెవెన్యూ తహశీల్దార్ కె.రాజకుమార్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని లోపూడి గ్రామంలో 4, 32, 28 పిఎఫ్ షాపులను ఆయన తనిఖీ చేశారు. రేషన్ బియ్యం అక్రమంగా ఎవరైనా తరలించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి : ఎంపిపి

చింతలపూడి : వేసవి కాలంలో గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చేయాలని చింతలపూడి ఎంపిపి రాంబాబు తెలిపారు. మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుఎస్ డ్రింకింగ్ వాటర్ మైంటైన్ కోసం పంచాయతీల వారీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పారిశుధ్య పనుల గురించి ఇఒపిఆర్‌డి పర్యవేక్షణ చేయడానికి, 15వ ఫైనాన్స్‌లో ఉన్న నిధులతో 40 లక్షలు పనులు ఉండగా ఉన్న నిధులతో 20 లక్షలు వరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నాటు సారా నివారణకు నవోదయ 2.0 ప్రోగ్రాం ప్రతి గ్రామాల్లో జరుగుతుందని, గ్రామాలలో సారా అమ్మకాలు, తయారీ, కొనుగోలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, సర్పంచి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలి

నాగిరెడ్డిగూడెం గ్రామస్తుల నిరసన

చింతలపూడి : భారీ వాహనాలు, మట్టి తవ్వకాలు, రాకపోకల వల్ల నాగిరెడ్డిగూడెం వంతెన పగులు వచ్చి ప్రమాదకరంగా మారిందని మండలంలోని నాగిరెడ్డిగూడెం వద్ద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. నాగిరెడ్డి గూడెం వెళ్లే రోడ్లులో రోజు టిప్పర్లతో మట్టి తవ్వకాలు సమయంతో పనిలేకుండా జరుగుతున్నాయని, వీటి వల్ల మా గ్రామనికి వెళ్లే రోడ్లులో వంతెన ఉందని అధిక లోడుల వల్ల వంతెన పగులు వచ్చి ప్రమాదకరంగా మరిందని, స్కూల్ వ్యాన్, రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని, వంతెన నిర్మాణం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పరీక్ష సమయంలో విద్యార్థులు వెళ్తుండగా కనీసం సైడ్ ఇవ్వని పరిస్థితి అని, 1 నిమిషం లేటుగా వచ్చిన అనుమతి ఇవ్వటం లేదని, దుమ్ము మొత్తం వచ్చి మొహం మీద పడి ఇబ్బందిగా పరీక్ష లకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామానికి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా నిఖిల్ మధు శరణ్

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి ఎంపిడిఒగా ప్రస్తుత ఇఒపిఆర్‌డి నిఖిల్ మధు శరణ్‌ను నియమిస్తూ మంగళవారం జిల్లా పరిషత్ సిఇఒ కె.భీమేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎంపిడిఒగా పనిచేస్తున్న కె.వెంకటలక్ష్మిను జిల్లా పరిషత్ కార్యాలయ డిపిఆర్‌సికి విధులు నిర్వహించేలా డిప్యూటేషన్‌పై పంపినట్లు ఆయన తెలిపారు.

రైతులందరికీ విశిష్ట ఐడి తప్పనిసరి

ముసునూరు : రైతులందరూ విశిష్ట ఐడి నెంబర్‌ను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సూరిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రేనిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొంత భూమి కలిగిన ప్రతి రైతు కూడా రైతు విశిష్ట సంఖ్యను రైతు సేవా కేంద్రంలో పనిచేసే సిబ్బంది చేత నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గద్దల సుహాసిని మోహన్ రావు, రైతులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

నూజివీడు టౌన్ : నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు, సిబ్బంది పేకాట శిబిరాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. మండలంలోని పొలసానిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,210 నగదు సీజ్ చేశారు. మండలంలోని రేగుంట గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.10,570 నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు రెండు ప్రదేశాల్లో పట్టుబడ్డ వ్యక్తులపై నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణ్ బాబు తెలిపారు.

వ్యక్తిపై కత్తులతో దాడి

జీలుగుమిల్లి : గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేయడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని తాటియాకులగూడెంలో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంధం బోసు(38) ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ బృందాలు ప్రమాద స్థలాన్ని పరిశీలించాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

సారా విక్రేతలపై కేసు నమోదు

ముసునూరు : నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని లోపూడి గ్రామంలో జరిపిన దాడులలో గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వర రావును అదుపులోకి తీసుకొని 05 లీటర్ల నాటు సారాయి స్వాధీనపరుచుకున్నట్లు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్.అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. ఇతనికి సారా సప్లై చేస్తున్న చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెంకు చెందిన ఇస్లావతు అనే అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పిఎస్‌డి.భోగేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కోళ్ల ఫారాలు దగ్ధం

ఆగిరిపల్లి : మండల పరిధిలోని వట్టిగుడిపాడు శివారు అనంతసాగరం గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కోళ్ల ఫారాలు దగ్ధమైన సంఘటన నెలకొంది. సంఘటన వివరాల ప్రకారం అనంతసాగరం గ్రామంలో శృంగవరపు సత్యనారాయణకు చెందిన కోళ్ల ఫారాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నికి ఆహుతైయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలను అదుపు చేశారు. గతంలో బర్డ్‌ఫ్లూ వ్యాధితో లక్షలాది రూపాయలు నష్టపోయానని, ఈ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లన ఐదు లక్షల మేర ఆస్థి నష్టం సంభవించిందని బాధితుడు వాపోయాడు. ఈ సంఘటనతో మరింత నష్టాల ఊబిలోకి కూరుకుపోయానని ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు సత్యనారాయణ కోరుతున్నాడు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

శిథిలావస్థలో పశు వైద్యశాలలు

నిధుల కోసం పంపిన ప్రతిపాదనలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే

నూతన భవనాలు నిర్మించి, శాశ్వత వైద్యాధికారిని నియమించాలని పాడి రైతుల వేడుకోలు

శిథిలావస్థకు చేరిన పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - ముసునూరు

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలోని గ్రామీణ పశువుల ఆసుపత్రుల భవనాల పరిస్థితి చాలా దయనీయంగా తయారైందని పాడి పరిశ్రమ రైతులు అంటున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించబడిన భవనాలు కావడంతో ఆ భవనాలు శిథిలావస్థకు చేరడంతో పశువైద్య సేవలు అందించే అవకాశం లేకుండా పోయింది. ఆ భవనాలను ప్రాథమిక దశలోనే మరమ్మతులు చేయించకపోవడంతో, ప్రయివేటు ఆసుపత్రుల గృహాల్లో నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడిందని, భవనాల నిర్మాణానికి లేదా మరమ్మతులకు నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి తప్ప, శిథిలావస్థకు చేరిన భవనాలకు గ్రాంట్ మంజూరు కాలేదు. మండలకేంద్రమైన ముసునూరు పశువైద్యశాల, రమణక్కపేట, గోపవరం గ్రామాల్లో ఉన్న పశువైద్య భవనాలు కూడా శిథిలావస్థకు చేరాయి. గత ప్రభుత్వం వీటిని పట్టించుకోకపోవడం కూడా ఈ భవనాలు మరింత ప్రమాదకరంగా మారాయని రైతులు పలుమార్లు ఉన్నత వైద్యాధికారులు వచ్చిన సమయాల్లో అర్జీలు అందజేసినప్పటికీ నేటికీ నూతన పశువైద్యశాలలు నిర్మించే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకుని నూతన భవనాలు నిర్మించి మండల కేంద్రమైన ముసునూరు పశువైద్యశాలలో పర్మినెంట్ పశువైద్యాధికారిని నియమించాలని ముక్తకంఠంతో మండల, గ్రామీణ పశువుల రైతులు కోరుతున్నారు.

విధులు నిర్వర్తించాలంటే భయమేస్తోంది

ఎం.వెంకట చైతన్య, ముసునూరు ఇన్‌ఛార్జి, పశు వైద్యాధికారి, కాట్రేనిపాడు

శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలలో విధులు నిర్వర్తించాలంటే వైద్య సిబ్బంది, మేము చాలా భయభ్రాంతులకు గురవుతున్నాం. నూతన భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని గత నాలుగేళ్లుగా సంబంధిత అధికారులకు ప్రతిపాదనలను ఐదు విడతలుగా పంపినా నేటికీ నిధులు మంజూరు కాలేదు.

బోదకాలు వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

నూజివీడు టౌన్ : మండలంలోని దిగవల్లి గ్రామంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్(పిహెచ్‌సి) పరిధిలోని పోతురెడ్డిపల్లి ఉపకేంద్రంలో బోదకాలు వ్యాధిగ్రస్తులకు గురువారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దిగవల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బోదకాలు వ్యాధిగ్రస్తులు పరిశుభ్రం చేసుకునేందుకు టబ్, టవల్, సబ్బు, ఆయింట్మెంట్, మగ్‌లను కిట్ రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఎం.మల్లేశ్వరరావు, ప్రదీప్, ఎఎన్ఎం భవాని, ఎంఎల్‌హెచ్‌పి కారుణ్య పాల్గొన్నారు.

గూటాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేయడమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి.రాఘవన్ తెలిపారు. రాఘవన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులలో 13 మంది బాలురతో స్కౌట్స్ గ్రూపు, 13 మంది బాలికలతో గైడ్ గ్రూపు గాను ఏర్పాటు చేయడమైనదన్నారు. స్కౌట్ మాస్టర్‌గా ఉపాధ్యాయులు ఎం.దుర్గారావు, గైడ్ మాస్టర్‌గా పి.జయ కుమారి వ్యవహరిస్తారని హెచ్ఎం కెవి.రాఘవన్ తెలిపారు.

మహిళల రక్షణే ధ్యేయంగా శక్తి టీమ్

భీమడోలు : మహిళల రక్షణే ధ్యేయంగా నూతనంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్‌లు పనిచేస్తాయని భీమడోలు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. భీమడోలు శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహనా కార్యక్రమాన్ని ఎస్ఐ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బొమ్ము రవికుమార్, శక్తి టీం సభ్యులు చలపతిరావు, రత్న మౌనికలతో కలిసి శక్తి గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. శక్తి యాప్ టీంతో పాటు కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు పరిశీలన

ఎఇని వివరణ కోరిన సిపిఎం నాయకులు రాంబాబు

కొయ్యలగూడెం : పరింపూడి నుంచి కన్నాయిగూడెం వరకు నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్డుని సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు పరిశీలించారు. రైతుల నుంచి ప్రధానంగా శుద్ధమట్టిని రోడ్డుకు పోస్తున్నారని వస్తున్న ఆరోపణలపై పంచాయతీరాజ్ ఎఇను వివరణ కోరగా ప్రస్తుతం కన్నాయిగూడెం వరకు మూడు కిలోమీటర్లు ప్రస్తుత మట్టిని వాడామని, మూడు కిలోమీటర్ల తర్వాత రైతులు ఆపడంతో, ఇప్పటి వరకు పోసిన మట్టి టెస్టింగ్‌కు పంపించామన్నారు. ఒకవేళ ఇప్పటి వరకు పోసిన మట్టి మంచిది కాకపోతే, మళ్లీ కొత్తగా 4 కిలోమీటర్లు పోస్తామని ఎఇ తెలిపారని శుక్ల బోయిన రాంబాబు అన్నారు. ముందుగానే టెస్ట్ చేసి నిర్మాణంకు వాడుంటే పని త్వరగా అయ్యేదని, కాంట్రాక్టర్ కూడా ఇబ్బందులు పడకుండా సక్రమంగా పని కొనసాగించేవారని అన్నారు. రైతుల నుంచి కూడా వ్యతిరేకత వచ్చేది కాదని, ముమ్మందు ఇలాంటి తప్పిదాలు లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కుక్కునూరు-భద్రాచలం ప్రధాన రహదారికి పనులు ప్రారంభమయ్యాయని, రూ.34.50 కోట్లతో 37 కి.మీ. రూపొందిస్తున్నారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం వారు మంగళవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలించడంతో కుక్కునూరు-భద్రాచలం జాతీయ రహదారికి మోక్షం కలిగిందని, వేలూరు నుంచి లంకాలపల్లి వరకు 37 కిలోమీటర్ల పొడవునా ప్రధాన రహదారులు రాళ్లు లేచి మోకాళ్లలోతు గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, సాంకేతిక లోపంతో పనులు నిలిచిపోయినట్లు మండలానికి చెందిన ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పుట్టా మహేష్ కుమార్ ఆర్‌అండ్‌బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రహదారి అభివృద్ధి పనులను నిలిచిపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాంకేతిక సమస్య అధిగమించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రహదారి అభివృద్ధి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు రోజుల క్రితం పనులను ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం బీటీ వేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. మే నాటికి రోడ్డు పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు పనులు చేపట్టాలని తెలిపారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్‌అండ్‌బి డి.హరికృష్ణ పర్యవేక్షించారు.

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 43/2023 in O. S. 124/2017

బిట్వీన్ : బోను ఆనందకుమార్ ... పిటీషనర్/DHR
అండ్: వై.శేషరత్నం వగైరాలు . . . రెస్పాండెంట్లు / JDRS

1,2,3 JDRSలకు నోటీసు

1.వై.శేషరత్నం, భర్త లేటు ఆంధ్ర మోహన్ ధయానిధి, హిందూ, వయస్సు 40 సంIIలు, C/o. యమజాల శేషారత్నం, భర్త లేటు మోహన్ ధయానిధి, ఇంటి నెం.1-7-4, MIG-175, హౌసింగ్‌బోర్డు కాలనీ, తాడేపల్లి గూడెం, వెస్ట్ గోదావరి జిల్లా.
2.ఎ.పవిత్రశ్రీ, D/o. లేటు ఆంధ్ర మోహన్ ధయానిధి, హిందూ, వయస్సు 16 సంIIలు, -డిటో-
3.ఎ.సాకేత్, S/o. లేటు ఆంధ్ర మోహన్ ధయానిధి, హిందూ, వయస్సు 11 సంIIలు, -డిటో-

పై నెంబరు. ఇ.పి. 43/2023లో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే:27-3-2025దీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు ఇ.పి. తీర్మాణించబడును.

వి.రాజశేఖర్
అడ్వకేట్, అనకాపల్లి

రక్షిత మంచినీటి పథకం పైపులైన్‌కు మరమ్మతులు

శరవేగంగా జరుగుతున్న పైపులైన్ మరమ్మతు పనులు

భీమడోలు : పొలసానిపల్లి గ్రామానికి తాగునీటిగా గోదావరి జలాలను భీమడోలు సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రత్యేకంగా సరఫరా చేసే పైపులైన్ మరమ్మతు పనులను బుధవారం ప్రారంభించినట్లు సర్పంచి షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. పొలసాని పల్లి గ్రామంలో గల వివిధ రక్షిత నీటి పథకాల ద్వారా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను ప్రజల అవసరాలకు అందజేస్తున్నారు. ఈక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు గోదావరి జలాలను తాగునీటిగా అందించేందుకు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో భీమడోలు సమగ్రత నీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. దీని నుంచి ఇతర గ్రామాలతో పాటు పొలసానిపల్లికి గోదావరి జలాలను సరఫరా చేసేందుకు భీమడోలు జంక్షన్ మీదుగా ప్రత్యేక పైపులైన్‌ను ఏర్పాటు చేశారు. గత వారం రోజుల క్రితం గోదావరి జలాలను తాగునీటిగా సరఫరా చేసే పైపులైనుకు మరమ్మతులు వచ్చాయి. ఈ క్రమంలో మరమ్మతుకు గురైన పైపులైను ఆర్ అండ్ బి శాఖకు చెందిన రోడ్డు కింద ఉన్నట్టు గుర్తించారు. దీనిని మరమ్మతు పేర బాగు చేసే క్రమంలో రోడ్డు పాడయ్యే అవకాశం ఉన్నట్టు తెలిసింది. పనులు చేపట్టానికి వివిధ శాఖల అనుమతులు సైతం అవసరమయ్యాయి. దీనితో సర్పంచి సమస్యను ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు దృష్టికి తెచ్చారు. ఇబ్బందులు లేని విధంగా నూతన పైపులైన్ వేసేందుకు అనుమతించారు. అవసరమైన నిధులను మంజూరు చేశారు. దీంతో సర్పంచి మంగళవారం పనులను ప్రారంభించారు. గురువారం నాటికి పనులు పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు.

CHANGE OF NAME

KULSAM ABEDA SULTANA (Old name), W/o SHAIK AHAMMAD ALI, D.NO: 3-27, MAIN ROAD, PENUGONDA Village, PENUGONDA Mandal, West Godavari District, Pincode-534320, I have changed my name as **KULSUM ABEDA SULTANA** (New Name), hereafter my name is known as **KULSUM ABEDA SULTANA** (New Name).

CHANGE OF NAME

SHAIK AHMMAD ALI (Old name), S/o.SHAIK EBRAHIM, D.NO: 3-27, MAIN ROAD, PENUGONDA Village, PENUGONDA Mandal, West Godavari District, Pincode-534320, I have changed my name as **SHAIK AHAMMAD ALI** (New Name), hereafter my name is known as **SHAIK AHAMMAD ALI** (New Name).

పాఠశాల విద్యలో క్లస్టర్ విధానం

అమలుపై ఎస్ఎంసి, హెచ్ఎం, ఎంఇఒలతో సమాలోచన

ఏలూరు : పాఠశాల విద్యాశాఖలో కీలకమైన స్కూల్ కాంప్లెక్స్‌ల స్థానంలో క్లస్టర్స్ పునర్నిర్మాణంపై స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఏలూరు డివిజన్ ఎస్ఎంసి, హెచ్ఎం, ఎంఇఒలతో విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. జిఒ 117 రద్దు నేపథ్యంలో పాఠశాలలను శాటిలైట్ స్కూల్స్, ఫౌండేషనల్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరి, హై స్కూల్స్‌గా మార్పులకు సంబంధించి తల్లిదండ్రులకు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు వివరించి పాఠశాల వారీగా తీసుకున్న అభ్యంతరాలను, అంగీకారాలను ఈ సందర్భంగా కలెక్టర్ ఆరాతీశారు. సమావేశంలో ఏలూరు డివిజన్‌లోని 11 మండలాలకు చెందిన ఆయా పాఠశాలల్లో ఎంఇఒలు, ఎస్ఎంసి ఛైర్మన్‌లు, హెచ్ఎంలు పాల్గొని స్కూల్ మోనిటరింగ్ కమిటీలో తీసుకున్న తీర్మానాల వివరాలను వివరించారు. సదరు విషయంపై మరోసారి చర్చించుకొని తెలిపితే తుదిగా స్కూల్ మేనేజింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఆయా పాఠశాలల్లో ఎంఇఒలు, ఎస్ఎంసి ఛైర్మన్‌లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నేడు సిపిఎం ధర్నా

టి.నరసాపురం : ప్రజా సమస్యలపై ఈనెల 19న బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకట్రావు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈనెల 16, 17 తేదీల్లో మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్రలో ప్రజలు అనేక సమస్యలు యాత్ర బృందం దృష్టికి తీసుకు వచ్చారన్నారు. పలు సమస్యలపై ఈనెల 19న ఉదయం 10 గంటలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్

భీమడోలు : మారుతున్న కాలానికి అనువుగా రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎక్కువ దిగుబడులు ఇచ్చే వరి రకాలను సాగు చేయాలని, ఈ విషయమై వ్యవసాయాధికారులు సలహాలు, సూచనలు పాటించాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నిర్వాహకులు, సహాయ సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ కోరారు. మార్టేరు వరి పరిశోధనా స్థానంలో నూతన వరి వంగడాల తయారీ, వాటి సాగు ద్వారా వచ్చే ఫలితాలను గుర్తించేందుకు చిరు సంచుల రూపంలో విత్తనాలను సరఫరా చేస్తుంటారు. వరుసగా మూడు సంవత్సరాల పాటు వాటి ఫలితాలను అధ్యయనం చేసిన తరువాత ఫలితాల ఆధారంగా మార్కెట్‌కు విడుదల చేస్తుంటారు. దీనికోసం వివిధ ప్రాంతాలలో ఔత్సాహికులైన రైతులను ప్రోత్సహించి వారి ద్వారా సాగుకు చిరుధాన్యాల ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు. వీటిపై మార్టేరు వరి పరిశోధన కేంద్రంతో పాటు, ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు సదరు రకాల విత్తనాల ఎదుగుదలను పరిశీలిస్తారు. రైతుకు సలహాలు, సూచనలు అందజేస్తారు. ఇదేక్రమంలో మార్టేరు శాస్త్రవేత్తలు ఇంతవరకు రైతులకు వివిధ రూపాలలో సహకరించిన ఆర్ఎన్ఆర్ 15048 వరిరకంకు ప్రత్యామ్నాయంగా ఎంటియు 1436 విత్తనాన్ని తయారు చేశారు. పరిశోధన నిమిత్తం వీటిని చిరు సంచుల రూపంలో సాగు చేసే ప్రయత్నంలో భాగంగా మొదటి సంవత్సరం సాగుకు పూళ్ల గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని ఎంపిక చేశారు. సాగు కొనసాగుతుంది, ఫలితాలను పరిశీలించేందుకు మార్టేరు పరిశోధనా స్థానం సహసంచాలకులు బుధవారం వ్యవసాయ క్షేత్రాన్ని, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. ఎకరాకు 55 నుంచి 60 బస్తాలు దిగుబడి వస్తుందని, దాళ్వాలో సాగుకు ఇది మంచి విత్తనమని అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నాగేంద్రబాబు, అప్పారావు, వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు రాజకుమారి, వ్యవసాయ అధికారి ఉషారాణి పాల్గొన్నారు.

In the Court of the 9th Additional District Judge, Kovvur
I.A. No. 96/2024, O.S. No. 31/2015

శ్రీ మాదాల ఉదయ్ కిరణ్ -పిటీషనర్/ వాది
మరియు
శ్రీమతి దండమూడి అనురాధ వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To:
4వ రెస్పాండెంట్: కాకర్ల వెంకటరత్నం, భర్త: వేణుగోపాలరావు, వయస్సు 57, గృహిణి, భారతి రెసిడెంటల్ స్కూల్, శాంతినగర్, ఏలూరు, ఏలూరు జిల్లా.
7వ రెస్పాండెంట్: వట్టికూటి వినీల, భర్త: వెంకట రామారావు, వయస్సు 37, గృహిణి, కొమ్ముగూడెం, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో I.A. No. 96/2024 in O.S. No. 31/2015 పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 4 మరియు 7వ రెస్పాండెంట్స్‌కు నోటీసు సంగతులు తెలియజేయు నిమిత్తం శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికి సదరు 4 మరియు 7వ రెస్పాండెంట్స్ బుద్ధిపూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా I.A. No. 96/2024 in O.S. No. 31/2015 నోటీసు సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏవైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 26-03-2025వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా: 26-03-2025

ఆత్కూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేటు
కొవ్వూరు, తూIIగోIIజిల్లా
కొవ్వూరు
ది.18-03-2025 సెల్: 98498 47197

పాస్ పోర్ట్ పోయినది

ఏలూరు జిల్లా నూజివీడు మండలం నూజివీడు పట్టణంలోని డోర్ నెంబర్ 24 - 112 లో కాపురస్తులు పంద్రంగి నీరజ్ పవన్ కుమార్ S/o.పంద్రంగి కృష్ణమోహన్ అను నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. V2804169 నంబర్ గల పాస్ పోర్ట్ పోయినది. ది 16/03/2025 వ తేదీన నూజివీడు పట్టణం నందు మండల చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వైపు వెళుతుండగా, నా ప్యాంట్ జేబు నందు కల నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

పంద్రంగి నీరజ్ పవన్ కుమార్
S/o.కృష్ణమోహన్, డోర్ నెంబర్ 24 - 112
కోనేరు పేట, నియర్ టిటిడి కళ్యాణమండపం
నూజివీడు పట్టణం. ఫోన్ నెం: 9014739556

పురపాలక సంఘ కార్యాలయము, తణుకు

ఆర్.ఓ.సి.నెం.47/2024 - ఎ1 **తణుకు పురపాలక సంఘము** తేదీ: 18-03-2025

2025-2026వ సంవత్సరములో రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్లు, ఆదివారం మార్కెట్లులలో ఆశీలు వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలం నోటీసు

తణుకు పురపాలక సంఘ ఏరియాలోని రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్లు, ఆదివారం మార్కెట్లు మరియు కొత్తగా విలీనమైన పైడిపర్రు, వెంకట్రాయపురం, వీరభద్రపురంతో కలిపి 2025-2026 సంవత్సరమునకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 ఆశీలు ఫీజులు వసూలు చేసుకొనె హక్కు గజిట్ నెం.26 ది.15.03.2024 లోని షరతులు ప్రకారము తేది.21-03-2025, శుక్రవారం, ఉదయం గం.11.30 ని.లకు తణుకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీకమిషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. ఏ కారణము చెప్పకనే పాటను ఆమోదించుట గాని లేక వాయిదా వేయుటకు గాని, లేక తిరస్కరించుటకు గాని, ఈ దిగువ సంతకముదారునికు పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు ఉండరాదు మరియు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన విషయములు, పాట షరతులు పురపాలక సంఘములో ఆఫీసు పని దినములలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పాట వివరములు	పాట సమయములో చేయవలసిన ధరావత్తు	పాట సమయములో చెల్లించవలసిన స్టాంపు డ్యూటి డిపాజిట్టు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ మొత్తము
1.	రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్లు, ఆదివారపు సంత మరియు మార్కెట్లు నందు 2025-26 సంవత్సరమునకు (ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు) కాలమునకు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.5,00,000/-	రూ.1,50,000/-	రూ.5,00,000/-

కేంద్ర ప్రభుత్వ జి.ఎస్.టి. నోటిఫికేషన్ నం.12/2015 ది.28.05.2017 ప్రకారము మార్కెట్లు పాట విలువపై 18% జి.ఎస్.టి. పాటదారుడే చెల్లించవలెను.

సం/- కమీషనరు, తణుకు పురపాలక సంఘము.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం దొంగరావి పాలెం గ్రామానికి చెందిన చింతా రవిబాబు తండ్రి సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. దొంగరావుపాలెం ఇంటి దగ్గర నుండి సిద్ధాంతం నెట్ సెంటర్ కు వెళుతుండగా నా యొక్క పాస్ పోర్ట్ నంబర్ : L5020463 గల పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

అడ్రస్ : **చింతా రవిబాబు,** తండ్రి : సత్యనారాయణ
మెయిన్ రోడ్, దొంగరావిపాలెం
పెనుగొండ మండలం, ప.గో.జిల్లా.
పిన్ : 534330, సెల్ : 8143176209

Public Notice
In The Court Of The 2 Addl District And Sessions Judre West Godavari : Eluru
M.V.O.P. No. 415/2024

Between:
Gonnuri Surya Chandrarao @ Chandrayya ...Petitioner
And
Amarulla Syed & ors ...Respondents

Whereas, the petitioner has filed petition for claiming compensation on account of the injuries sustained by him in a motor accident, whereas the Hon`ble Court ordered notice to you and posted the matter for your appearance. Therefore, you are called upon to appear before the Hon`ble Court **on 16-04-2025 at 10-30 A.M.,** else the matter will be decided in your absence.

PYDI VENKATA RAJU,
Dt. 17-03-2025. Advocate, Eluru.
Eluru Cell: 98851 99811

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.21/2024

వాద్లు : బోరా స్వాతి & 3 అదర్స్
Vs
ప్రతివాదులు :
కిలారి వెంకటేశ్వర్లు & 10 అదర్స్
To.
D3 : Kilari Chandu, S/o.Venkateswarlu, D.No.5-7, Penumadam Village, Poduru Mandal, W.G.Dt. Cell: 9704760038.

పై నెంబరు దావాలో నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు దావా సమన్లు అమలు నిమిత్తం మీకు ఎన్నిపర్యాయములు దావా సమన్లు పంపినప్పటికిన్ను మీరు ఉద్దేశ్యపూర్వకంగా దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ దావాలోని దావా సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయడమైనది. కాబట్టి మీరు **ది.3-4-2025వ తేదీన ఉదయం 10.30 గంIIలకు** పై కోర్టులో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ యొక్క వాదనను దాఖలు చేసుకొనవలసిందిగా లేని యెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానము చేయుదురు.

పస్తుల సింహాచలం,
దొంగ సుభాష్‌బాబు, అడ్వకేట్స్,
నరసాపురం నరసాపురం, ప.గో.జిల్లా.
ది.17-3-2025 సెల్: 9440467479.

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 742/2023
O.S. No. 185/2018

Between:
సాధనాల నాగరాజా కుమార్ ...పిటీషనర్/3rd పార్టీ
అండ్
వానచర్ల అరుణకుమారి వగైరా ...రెస్పాండెంట్స్
టూ:
2వ Respondent:
గూదారి యామిని, భర్త: ప్రవీణ్ కుమార్, జెట్టిపాలెం గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనర్ని ప్రతివాదిగా చేర్చమని కోరుచూ పై శ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో దాఖలు చేసిన పై నెంబరు పిటిషన్లో శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం 2వ Respondent అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకోకుండ కాలయాపన చేయుచున్నందున, శ్రీకోర్టు వారు ప్రత్యామ్మాయ సర్వీస్ అయిన పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని ఉత్తర్వులు ఇస్తూ ది. 24-03-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కావున 4 మరియు 5 Respondents అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది. ఏమనగా **ది.24-03-2025 తేదిన ఉదయం 10:30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ అడబాల సుబ్రహ్మణ్యం B.Com. B.L.,
నరసాపురం అడ్వకేట్,
ది. 10-03-2025 నరసాపురం, ప.గో.జిల్లా

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.282/2024 in O.S.No.21/2024

పిటీషనర్లు / వాదులు : బోరా స్వాతి & 3 అదర్స్
Vs
రెస్పాండెంట్లు/ప్రతివాదులు :
కిలారి వెంకటేశ్వర్లు & 10 అదర్స్
To.
R3 : Kilari Chandu, S/o.Venkateswarlu, D.No.5-7, Penumadam Village, Poduru Mandal, W.G.Dt. Cell: 9704760038.

పై నెంబరు దావాతో పాటు, I.A.No.282/2024 పిటీషనులో మీ పై Injunction Grant చేయవలసిందిగా దాఖలు చేయగా ది.8-5-2024వ తేదీన మహారాజశ్రీ కోర్టు వారు Temporary Injunction Grant చేసియున్నారు. అందలి IA పిటీషనరు యొక్క నోటీసులు అమలు నిమిత్తం మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినప్పటికిను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు దావాలో ఈ పిటీషను నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయడమైనది. కాబట్టి మీరు **ది.3-4-2025వ తేదీన ఉదయం 10.30 గంIIలకు** పై కోర్టులో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ యొక్క వాదనను దాఖలు చేసుకొనవలసిందిగా లేని యెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానము చేయుదురు.

పస్తుల సింహాచలం,
దొంగ సుభాష్‌బాబు, అడ్వకేట్స్,
నరసాపురం నరసాపురం, ప.గో.జిల్లా.
ది.17-3-2025 సెల్: 9440467479.